విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక




సంపుటి: 16 | సంచిక : 79 | మంగళవారం 14. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## షాబాద్ నరహంతకుడు రాజ్‌కుమార్ మృతి

- తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు
- రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహం లభ్యం
- తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం



## పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం..

- అధికారులపై డీజీపీ ఆనంద్ ఆగ్రహం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ సొసైటీ సమావేశం
- స్కూల్ నిర్మాణ పనుల్లో జరిగిన జాప్యం
- ఆలస్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం
- యుద్ధప్రాతిపదికన నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి
- ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో చేపట్టాలి
- 2025--26 విద్యా సంవత్సరంలో 345 మంది విద్యార్థులు నమోదు
- ఆధునిక బోధనా పద్ధతులను కల్పించడంతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం






## తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను నిరాకరించిన సుప్రీంకోర్టు

- పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్లపై తెలంగాణ వేసిన పిటిషన్
- విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం
- లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదు
- 15 మంది ప్రతివాదులు ఉన్నారు
- తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది

## పోలవరం-బనకచర్లకు తెరచాటు సహకారం..

- ఏపీ సర్కార్ నిర్మించ తలపెట్టిన పోలవరం -- బనకచర్ల లింక్ ప్రాజెక్టు
- సీఎం రేవంత్ రెడ్డి వైఖరి, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
- ప్రాజెక్టుపై తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రస్తావిస్తూ ఆమె ప్రభుత్వంపై ధ్వజం
- సీఎం రేవంత్‌కు తెలంగాణ నీటి హక్కులపై కనీస సోయి లేదు
- అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవడానికి కనీసం పటిష్టమైన పిటిషన్ కూడా వేయలేదంటే,
- లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వానికి కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది





## విద్యా వ్యవస్థలో దోపిడీని అరికట్టాల్సిన సమయం వచ్చింది

- సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- విద్య పేరిట జరుగుతోన్న దోపిడీని నిలువరించాల్సిన సమయం ఆసన్నమైంది
- ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- "అవినీతి, అన్యాయం, పక్షపాత వైఖరి, నిజాయితీ లోపించడం...
- ఈ నాలుగు పదాలు నేను చెప్పున్నవి కాదు.
- పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థ..
- కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది





## ఢిల్లీ పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల పర్మిషన్లు, నిధుల సాధనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు ఈ పర్యటన ఖరారైంది. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశం చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది. గోదావరి, కృష్ణా బేసిన్లలోని పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్‌లు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అంతరాష్ట్ర జల వివాదాలపై కేంద్ర పెద్దలతో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు.. అదేవిధంగా హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ అంశంపై కూడా సీఎం స్పెషల్ ఫోకస్ పెట్టరు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పెద్దలను కలిసి మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్ర వాటా నిధులు, అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరనున్నారు. ముఖ్యంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఫ్యూచర్ సిటీ మెట్రో లైన్ల ప్రతిపాదనలను కేంద్రం ముందు పెట్టనున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రాజకీయ ప్రాధాన్యత కూడా సంతరించుకుంది. రాష్ట్రంలో చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పలు కార్పొరేషన్ల నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం, ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించే అవకాశం ఉంది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్లు, ఇతర ముఖ్య నేతలకు పదవుల కేటాయింపునకు సంబంధించిన తుది జాబితాను అధిష్టానానికి అందజేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

## జాతీయ స్థాయి నిపుణుల అనుమతుల మేరకే ప్రాజెక్టు పున నిర్మాణ పనులు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

- కేంద్ర జల నిపుణుల కమిటీ సూచించిన మేరకు కాళేశ్వరం పనులు
- అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేసి సాగునీరు, త్రాగునీరు
- ఎంత ఖర్చయినా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తాం
- దేవాదులు చేరుకున్న మంత్రులు సమ్మక్క సారక్క బ్యారేజీని పరిశీలన
- అనంతరం దేవాదుల ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్ష సమావేశం
- దేవాదుల వద్ద ఏర్పాటు చేసిన 10 పంపుల ద్వారా 12 జిల్లాల్లోని 17 శాసన సభ కేంద్రాలకు నీటిని తరలిస్తాం
- దేవాదులకు సంబంధించిన 194 కోట్ల పెండింగ్ బిల్లులు ఇప్పటికే విడుదల
- బిఆర్ఎస్ హయంలో నాసిరకంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులు
- ప్రాజెక్టుల వద్ద గోదావరి జిల్లాలో చేస్తే 44 గ్రామాలు నీటిన మునిగిపోయే అవకాశం ఉంది
- కమిషన్ల కోసం బిఆర్ఎస్ నాయకులు నిర్మించిన ప్రాజెక్టు కూలిపోతున్నాయి
- రానున్న రోజుల్లో జల యజ్ఞం పేరుతో ఎన్ని కోట్లు ఖర్చయినా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పుననిర్మాణ పనులను కేంద్ర జల నిపుణుల కమిటీ సూచించిన మేరకు పనులు చేపడతామని, వచ్చే వేసవి నాటికి అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేసి రాష్ట్రం లో సాగునీరు, త్రాగునీరు సమస్య పరిస్కరిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పటికే నిపుణులతో కమిటీ వేసి పూర్తి నివేదిక తెప్పించామని, ఎంత ఖర్చయినా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సోమవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటితో కలిసి జిల్లాలోని కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం వద్ద నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు ను పరిశీలించారు. హైదరాబాద్ నుండి నేరుగా దేవాదులు చేరుకున్న మంత్రులు సమ్మక్క సారక్క బ్యారేజీని పరిశీలించిన అనంతరం దేవాదుల ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను సంబధిత అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భ ంగా బట్టి మాట్లాడుతూ రాష్టంలో నీటి సమస్య తీర్చ డానికి ముందస్తు ప్రణాళికతో నిర్ణయాలు తీసుకుం టున్నామని, దేవాదుల వద్ద ఏర్పాటు చేసిన 10 పంపుల ద్వారా 12 జిల్లాల్లోని 17 శాసన సభ కేంద్రా లకు నీటిని తరలిస్తామని తెలిపారు. దేవాదులకు సంబంధించిన 194 కోట్ల పెండింగ్ బిల్లులు ఇప్పటికే విడుదల చేశామని, బిఆర్ఎస్ హయంలో నాసిరకంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులు చేపట్టిన కారణంగానే మీరు పనికి రాకుండా పోయాయని తెలిపారు.

## యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి



- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సెక్రటేరియట్‌లో వైద్యాధికారులకు సమీక్షా సమావేశం
- జనవరి నాటికి ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పూర్తి కావాలి
- రూ.52.50 కోట్లతో వారసత్వ భవనాల పునరుద్ధరణ
- అవసరమైన యునాని మందుల కొనుగోలు, పంపిణీ
- రాష్ట్ర స్థాయి యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనను వేగవంతం చేయాలి
- ఆయుష్ శాఖ పనితీరు, నిజామియా టిబ్బీ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలు

## నన్ను చంపాలనుకుంటే మటాష్



- వేయి క్షిపణులు ఇరాన్‌పై ఏకకాలంలో దాడి
- ఊహించని విధంగా ఇరాన్‌ను అంతం చేస్తాం
- సైన్యానికి ఆదేశాలు ఇచ్చి పెట్టాను
- సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ హెచ్చరికలు

2

## ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు



- మధ్యలో ఇతరుల జోక్యం కోరుకోరు
- మీడియాను దూరంగా పెట్టడంపై జర్నలిస్ట్ ప్రశ్న
- విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు

2

## బంధం మరింత బలోపేతం

- ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది
- ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో మోదీ



2

# సంపాదకీయం

## సర్ ప్రక్రియలో సవాళ్లు ఎన్నో

సర్ ప్రక్రియలో చాలా సవాళ్లు కనపడుతున్నాయి. అధికారులు అంత బాగుందని అంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో బిఎల్వోలు ఎక్కడా సరిగా కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అంతా బాగున్నప్పటికి పట్టణ ప్రాంతాలు, ముఖ్యంగా కార్పొరేషన్ లలో వారి ఆచూకీ కనపడటంలేదు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సర్ తుది అంకానికి చేరుకుంది. అధికారికంగా మరో పది రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో వీలయినంత త్వరగా ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి బీఎల్ వోలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. డిజిటలైజేషన్కు సమయం కావాల్సి ఉండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నారు. మరోవైపు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నా ప్రజల్లో ఆశించిన స్పందన రావడం లేదని అధికారులు వాపోతుండగా ఆ ఫారాలను పూరించడం కష్టతరమని రాజకీయ పార్టీల ఏజెంట్లు వ్యాఖ్యానిస్తున్నారు. 'సర్' వక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చివరి రోజులు సర్వర్ సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష, జరిమానా పడుతుందని హెచ్చరించారు. ఇదంతా ఒక ఎత్తయితే ప్రవాసుల ఓట్ల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది జీవనోపాధి కోసం విదేశాల్లో ఉంటున్నారు. వారు అడపాదడపా వచ్చి వెళు తుంటారు. వారి గురించి ఎన్నికల సంఘం తెలియ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ఓటరు జాబితా ఆధారంగా ఎవరికైనా రెండు చోట్ల ఓటు ఉంటే గుర్తించగలుగుతారు. అదే రెండు రాష్ట్రాల్లో ఉంటే దాన్ని ఈసీఐ గుర్తించాల్సి ఉంటుంది. ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అంటున్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి రెండు చోట్లా ఓటుహక్కు పొందినవారికి ఈసీఐ జారీచేసే నోటీస్ ఆధారంగా ఏడాది జైలు శిక్షతో పాటు పెనాల్టీ కూడా పడుతుందని సీఈవో హెచ్చరించారు. 'సర్' ముఖ్య ఉద్దేశం.. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఇతర తప్పులను సరిదిద్ది జాబితాను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం లక్ష్యం. ప్రతి ఒక్క ఓటరూ ఈ పక్రియలో పాల్గొనాల్సిందేనని సాధారణ పౌరుల నుంచి సీఎం, పీఎం దాకా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం నింపాల్సిందేనని.. ఎవరికీ మినహాయింపులు ఉండవని ఇసి స్పష్టం చేసినా, సామాన్యుల చెంతకు వెళ్లాల్సిన బిఎల్ వోలు వెళ్లకుంటే దానికి ఎవరు బాధ్యులన్నది ప్రశ్న... జీవనోపాధికై గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన తెలుగువారిలో అత్యధికులు గ్రామీణులే. వీరి విద్యార్హతలు అంతంత మాత్రమే. చిన్న చితకా పనులు చేస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా కొంత డబ్బును పంపుతూ స్వదేశంలోని కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ శ్రామిక జనులలో ఎక్కువ భాగం బడుగు, బలహీన వర్గాల వారే. పరాయి దేశంలో నివసిస్తున్నా, వారి మనసంతా సొంతూరు చుట్టే ఉంటుంది. సర్ కార్యక్రమంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదలైన ఆ 'సవరణ' వక్రియ అసంఖ్యాక ప్రవాసులపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపించడం ఖాయం. ఇప్పటి వరకు 'సర్' పూర్తయిన రాష్ట్రాలలో లక్షలాది వలస కార్మికులు, మహిళలు నష్టపోయారు. ఉపాధి వలసలు ఎక్కువగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో 'సర్' ప్రభావం ఉంటుంది. ప్రవాస కార్మికులు అవగాహనా రాహిత్యంతో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. వారికి సరైన మార్గదర్శకత్వం చేసే నాయకత్వం కూడా కరువయింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం, ఒక వ్యక్తి ఒక ప్రదేశంలో ఆరు నెలలకు మించి నివాసం ఉండని పక్షంలో అతను లేదా ఆమె పేరును తొలగించడం ఖాయం. ప్రవాసులే కాదు, రాజకీయ నాయకులు సైతం ఓటరుగా తాము నమోదైన ప్రదేశాలలో నివసిస్తూ ఉండరనేది వేరే విషయం. ప్రవాసులు తమ పాస్పోర్టుల్లో చిరునామాగా పేర్కొన్న ప్రదేశంలో ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నది. అయితే దేశవ్యాప్తంగా ఇలా ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే వారి సంఖ్య స్వల్పమే. ప్రవాస ఓటరుగా నమోదయితే రేషన్ కార్డు గల్లంతవుతుందనే భయానికి తోడుగా పేర్లు, వయస్సులోని వ్యత్యాసాల కారణంగా ఈ రకమైన నమోదుకు అత్యధికులు ఇష్టపడడం లేదు. ప్రవాసులకు సంబంధించిన ఈ కీలక అంశాలపై సరైన సమాచారంతో సుదూర దేశంలో బతుకు దెరువు పొందుతున్న వారికి స్థానిక నాయకులు దిశా నిర్దేశం చేయవల్సిన అవసరం ఉంది. విదేశాలలో, ప్రత్యేకించి గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్న తెలుగువారు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ తెలుగు ప్రవాసుల ఉనికి విషయమై ఉభయ తెలుగు రాష్ట్రాల్ లో పాలకులకుగానీ, రాజకీయ పక్షాలకుగానీ ఎలాంటి సూచనలు చేయడం లేదు. ఇలా ఇక్కడ లేని వారి పేర్లు తొలగిస్తే విదేశాల్లో బతుకుదెరువు కోసం పోయిన వారి ఓట్లు గల్లంతు అవుతాయి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి జిల్లాలోని పలు గ్రామాల వారు అనేక మంది గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ మహానగర పాతబస్తీలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా గల్ఫ్కు వలస వచ్చిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వీరంతా జాగ్రత్త పడకపోతే ఓటు గల్లంతు ఖాయం.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**నిర్మల్ - భైంసా: జూన్ 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల దేవిదాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. స్వల్ప వేతనాలతో పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకునేలా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలతో పాటు గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులను తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జావిద్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కరాటే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్

### విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు.

**దేవరకొండ జూలై 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**




హైదరాబాద్ లో ఇటివలగచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మెగా కరాటే ప్రదర్శన 45 నిమిషాల పాటు నిరంతర విన్యాసాలతో వరల్డ్ గిన్నిస్ స్థాయిలో రికార్డు పొందడం జరిగింది. డిండి పీఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు పి.వైశాలి జి. అక్షిత ప్రతిభకు ప్రశంస అందుకున్నారు. కరాటే మార్శల్ట్స్ రంగంలో నల్లగొండ జిల్లా డిండి మండలానికి చెందిన విద్యార్థులు సరికొత్త చరిత్ర సృష్టించారు . ఈ సందర్భంగాడిండి టీజీ ఎంఎస్ ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి ఉపాధ్యాయులు ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు కు ఎంపికైన విద్యార్థులకు ఘనంగా సన్మానిస్తూ వాళ్లను అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు రామారావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు కరాటే మాస్టర్ లక్పతిపాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- **అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.**
- **టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి.**



**పెద్దపల్లి:జులై, 13(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుట కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఫ్లాకారులతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి మాట్లాడారు. జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్ష?మం కోసం కృషిచేస్తున్నారు. ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు. ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా ఎంతోమంది చనిపోయారు. పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతు న్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు. ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాలరాసింది. కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది. అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్ష?మ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదు. చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారు. అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒక యూనియన్ వారికే అవకాశం ఇవ్వడం మూలంగా అన్యాయం జరుగుతున్నది. వెంటనే లోపాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రుల్లో చికిత్స అందించే విధంగా హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని అన్నారు. గత 40 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతిన అమలుచేయాలి. జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ బస్సు పాసులు ఇవ్వాలి. కరోనాకు ముందు జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించేలా మోడీ సర్కార్‌పై ఒత్తిడి తేవాలి. ఈ సమస్యలను వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. -ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచిత విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాగర్, షాబీర్ పాషా, పూసాల రవి, గౌడ సతీష్ కుమార్, సంపత్ కుమార్, సొత్కు రమేష్ నల్లూరి లింగన్న, శంకరయ్య, నరేష్ టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# విలేజ్ డైరెక్టరీ సర్వేను పకడ్బందీగా నిర్వహించా లి:కలెక్టర్ చిత్రా మిశ్రా

- **ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు గ్రామాల మౌలిక వసతులపై సమగ్ర సర్వే**
- **గ్రామ పాలన అధికారు లు, పంచాయతీ కార్యదర్శుల కు కలెక్టరేట్‌లో శిక్షణ ప్రారంభం**
- **ఖచ్చితమైన సమాచార సేకరణతో డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ రూపకల్పనకు సహకరించాలి**





**కరీంనగర్:జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పాపులేషన్ సెన్సస్--2027లో భాగంగా నిర్వహించనున్న విలేజ్ డైరెక్టరీ సర్వేను అత్యం త కచ్చితత్వంతో,పకడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ చిత్రా మిశ్రా గ్రామ పాలన అధికారులు (జీపీఓలు),పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్ డీ) ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో గ్రామ పాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ శిక్షణా తరగతులు జూలై 13 నుంచి జూలై 16 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అవగా హన చేసుకొని, సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసుకో వాలని సూచించారు .గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణలో చర్చించిన అంశాలను మరింత లోతుగా అర్థం చేసుకుని,క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వ హించాలని ఆదేశించారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు,మున్సిపా లిటీలలో విలేజ్ డైరెక్టరీ సర్వే నిర్వహిం చనున్నట్లు తెలిపా రు.గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్ ,ఆస్పత్రు లు,డ్రైనేజీ వ్యవస్థ,ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక విద్యాసంస్థలు,పశువైద్య సేవలు తదితర మౌలిక వసతులతో కూడిన తొమ్మిది సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట నమూ నాలో సేకరించి పాపులేషన్ సెన్సస్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత 16 మండలాల ఛార్జ్ ఆఫీసర్లు/తహసీల్దార్లు, మూడు మున్సి పాలిటీల కమిషనర్లు,కరీంన గర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి,అవ సరమైన సవరణలు చేసిన అనంతరం పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్కు పంపిస్తారు. అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు ధృవీక రించి,పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్,ఢిల్లీకి ఫార్వర్డ్ చేస్తారు. తుది పరిశీలన అనంతరం ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) విడుదల చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 16 మండలాల నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాని కి ఒక్కో గ్రామ పాలన అధికా రి లేదా పంచాయతీ కార్యద ర్శితో పాటు మూడు మున్సి పాలిటీలు,కరీంనగర్ మున్సి పల్ కార్పొరేషన్ నుంచి ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకుని,ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర, ఖచ్చిత మైన సమాచారాన్ని సేకరిం చాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి,జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాందత్తా రెడ్డి,జిల్లా గణాంక అధికారి,అడిషనల్ డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు,రాష్ట్ర సెన్సస్ విభాగానికి చెందిన తిరుపతి, శివప్రసాద్ రెడ్డి,జిల్లా సెన్సస్ విభాగం డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**మనవడు వేదాంత్ రాఘవ కిష్టయ్య ను ఆశీర్వదించి, కూతురు డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్య కోసం కేసీఆర్ ఇచ్చిన చెక్కు అందజేత.**



**కరీంనగర్:జులై 13(తెలంగాణ వాణి)**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు, దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అమరవీరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించి,తెలంగాణ ఉద్యమం లో ఆయన చేసిన త్యాగాల ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి,డా సంజయ్,స్థానిక ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య సతీమణి పద్మావతి , కుమారుడు రాహుల్ కోడలు వర్ష ,కుమార్తె డాక్టర్ ప్రియాంక లతో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాల ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జన్మించిన కిష్టయ్య మనవడు బేబీ వేదాంత్ రాఘవ కిష్టయ్యను కేటీఆర్ ఆశీర్వదించారు. చిన్నారికి వస్త్రాలు,కానుకలు అందజేయ దంతో పాటు,కిష్టయ్య పేరులోని 'కె 'అక్షరంతో రూపొందించిన ప్రత్యేక లాకెట్‌ను బహూకరించారు. దీంతో పాటు కేసీఆర్ కిట్ అందించారు. అలాగే,కిష్టయ్య కుమార్తె డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా ఫీజుల చెక్కును కేటీఆర్ అంద జేశారు. కుటుంబ సభ్యులతో కొంత సేపు ఆత్మీయంగా గడిపిన కేటీఆర్,అమరవీరుడు కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ ఇంటికి వచ్చి పరామర్శించి,మనవడిని ఆశీర్వదించి,కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు కుమార్తె విద్యకు ఆర్థిక సాయం అందించిన కేటీఆర్‌కు కిష్టయ్య కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత లు తెలిపారు. కేటీఆర్ చూపిన ఆప్యాయత,ఆదరణ కుటుం బ సభ్యులను భావోద్వేగానికి గురిచేసింది.

# ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే మూసివేయండి

**రసమయి బాలకిషన్ డిమాండ్**





**తిమ్మాపూర్:జులై 13 (తెలంగాణ వాణి)**
పర్యావరణాన్ని కలుషితం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే మూసి వేయాలని మానకొండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమల కాలుష్యానికి వ్యతి రేకంగా అఖిలపక్షం ఆధ్వర్యం లో జరిగిన భారీ నిరసన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వాని కి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. బెజ్జంకి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ఈ నిరసన ర్యాలీలో వందలా ది మంది ప్రజలు,నాయకులు పాల్గొన్నారు. ప్లకార్డులు చేబూని,నినాదాలతో హోరెత్తించిన ఆందోళనకా రులు, పర్యావరణ పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లా డుతూ,ఇథనాల్ పరిశ్రమల వల్ల ఏర్పడుతున్న దుష్పరి ణామాలను వివరించారు. ఫ్యాక్టరీల నుండి వెలువడు తున్న వ్యర్థాలు,విషవాయు వులతో స్థానికుల జీవనం దుర్భరంగా మారింది. ఫ్యాక్టరీల వ్యర్థ నీటిని తాగి పశువులు,జంతువులు సామూహికంగా మృత్యువాత పడుతు న్నాయి. భూగర్భ జలాలు విషతుల్యంగా మారడమే కాకుండా,తోట పల్లి రిజర్వాయర్ నీరు కూడా కలుషితం కావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.? ప్రజల ఆరోగ్యం,ప్రాణాల రక్షణ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే సహిం చేది లేదని రసమయి తేల్చి చెప్పారు. వెంటనే స్పందించి ఆ ఫ్యాక్టరీలను మూసి వేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఒకవేళ ప్రభుత్వం తక్షణమే స్పందించ కపోతే,ఆందోళనలను మరింత ఉధృతం చేసి,కలెక్టరేట్‌ను ముట్టడి స్తామని హెచ్చరిం చారు. ఫ్యాక్టరీలు మూతపడే వరకు ఈ పోరాటం కొనసా గుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సీపీఐ,సిపిఎం, బీఎస్పీ,డిఎస్పీ,ముదిరాజ్ సంఘాలు, యాదవ సంఘా లు,అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పిఎస్, మాల మహానాడు,అన్ని రాజకీయ, సామజిక నాయకులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని భారీ రాస్తారోకో

**రెండు గంటల పాటు నిలిచిపోయిన రాకపోకలు**

**ములుగు, జూలై 13 (తెలంగాణ వాణి):**
వెంకటాపురం--చర్ల ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఆలుబాక గ్రామంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. రహదారి అధ్వాన్నంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని నాయకులు విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భారీ ఇసుక లారీల రాకపోకలతో రహదారి పూర్తిగా దెబ్బతిందని, 45 కిలోమీటర్ల మేర రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో రూ.45 కోట్లతో మరమ్మతులు చేపడతామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తారోకో కారణంగా సుమారు రెండు గంటల పాటు బస్సులు, లారీలు, ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి మరమ్మతులు పూర్తయ్యే వరకు దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి జి. వాసు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు హెచ్చరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.



# మొల్ల గూడెంలో బతుకమ్మ ఆడి, జలభిషేకం చేస్తున్న మహిళలు

### వానల కోసం సామూహిక జాలాభిషేకాలు

**రాజాపేట, జులై 13(తెలంగాణ వాణి విలేకరి)**



రాజాపేట మండల కేంద్రంలో ని మొల్ల గూడెం గ్రామంలో మహిళలు, మహిళా ప్రతినిధులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో స్వామి వారిని వేడుకుంటూ మహిళలు "గంగవిడుము పరమేశా " అంటూ మొరపెట్టుకున్నారు. మహిళలందరూ ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవిత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి బిందెలో నీళ్లు తెచ్చి వేప కొమ్మలు ఏర్పాటు చేసి జలకడవాలని బొడ్రాయి సమీపంలో కూడలి వద్ద ఒకే చోట ఏర్పాటు చేశారు. చుట్టూ తిరుగుతూ వానలు కురవాలని దేవుళ్ళు కరుణించాలని వేడుకుంటూ పాటలు పాడారు. వానలు కురిస్తే కలిగే లాభాలను వివరిస్తూ వరుణుడు కరుణించకపోతే కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ తమ పాటల ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ దేవతలకు బొడ్రాయికి జలాభిషేకం చేసి వానలు కురవాలని మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవిత, నీల కనకమ్మ , జన్నపల్లి కవిత, మాలి గీత, మల్లపురం కవిత, కథ శోభ, నీల కొండమ్మ, భీమనపల్లి అనిత, శివలక్ష్మి, కళ్యాణి ఉపేంద్ర, కనకమ్మ, లలిత, రెడ్డబోయిన పోషము, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**నర్సాపూర్ / రెడ్డిపల్లి/ జులై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి పద్మావతి అశోక్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలుపంపిణీ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమైన సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భరత్ గౌడ్, వార్డు సభ్యులు మహేష్ గౌడ్,ఆశా వర్కర్ జ్యోతి,దేవి,నిర్మల,యూత్ సభ్యులు లక్ష్మణ్ గౌడ్,క్రిష్ణ గౌడ్,విష్ణు,రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి.. వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని జీఆర్పీ విజ్ఞప్తి

**జమ్మికుంట, జులై 13, ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**

జూలై 13, 2026 సోమవారం ఉదయం బిసుగిరిషరీఫ్--జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్లో వెళ్లిన ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 60 నుంచి 65 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు.మృతుడు లేత పింక్ రంగు టీ-షర్ట్, తెలుపు గీతల డిజైన్ ఉన్న నలుపు రంగు నెక్కర్ ధరిం ఉన్నాడు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా ఇతర వస్తువులు లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి జమ్మికుంట మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు. ఈ కేసును ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి (రామగుండం) దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతనిని గుర్తించగలిగిన వారు 9949304574 లేదా 8712658604 నంబర్లకు సంప్రదించి సమాచారం అందించాలని జీఆర్పీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గంగమ్మ తల్లికి ఒడిబియ్యం..

### ప్రత్యేక పూజల్లో దావ వసంత సురేశ్



**జగిత్యాల, జూలై 13 (తెలంగాణ వాణి):**

జగిత్యాల అర్బన్ మండలం తిప్పనపేట గ్రామ శివారులోని ముప్పరపు చెరువు కట్టపై వెలసిన గంగమ్మ తల్లికి నిర్వహించిన ఒడిబియ్యం కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, ఉచిత చేప పిల్లల పంపిణీ, మోటార్‌సైకిళ్లు, మొబైల్ వ్యాన్లతో గంగపుత్రుల జీవనోపాధికి ఊతమిచ్చారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గంగపుత్రుల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గంగపుత్ర సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**రాజాపేట, జూలై 13 (తెలంగాణ వాణి):**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాజాపేట మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ కోయ మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్ పిల్లలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. మండలంలోని 5,507 మంది పిల్లల్లో 5,098 మందికి (93 శాతం) మాత్రలు పంపిణీ చేయగా, మిగిలిన వారికి జూలై 20న మాప్-అప్ డే సందర్భంగా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కూడు గూడు గుడ్డ కాంగ్రెస్ తోనే సాధ్యం

**రాయికల్:జూలై 13(తెలంగాణ వాణి):**



రాయికల్ మండల వడ్డే లింగాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డే లింగాపూర్,చింతలూరు గ్రామాల గీతా కార్మికులకు,తాట్లవాయి గ్రామంలో కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్ల ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్ష పాతి ప్రభుత్వం,గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.గీతా కార్మికుల వృత్తి కత్తిమీద సాము లాంటిది,కాటమయ్య కిట్లు గౌడన్న ల పాలిట రక్షణ కవచం,కుల వృత్తులు కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేశానని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం ఏర్పడిందని,మనిషికి నిత్య అవసరాలు అయిన కూడు గూడు గుడ్డ కాంగ్రెస్ తోనే సాధ్యం అని,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ తో లబ్ధిదారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని,లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలి.అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని అన్నారు.రాయికల్ ను ధర్మపురి ఎక్సైజ్ సర్కిల్ నుండి జగిత్యాల కు మార్చిన,ఇటీవల జగిత్యాల సర్కిల్ లో 20 మంది గౌడన్న లు గాయాలబారిన పడ్డారు.రూపాయి విలువ తగ్గుతున్నా గీతా కార్మికుల రక్షణ కోసం కాటమయ్య కిట్లు పరికరాలు విదేశాల నుండి ప్రభుత్వం దిగుమతి చేస్తుందని గౌడన్నలు గమనించాలని అన్నారు.కాటమయ్య కిట్లు అందరూ ఉపయోగించుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,సర్పంచ్ లు మానస సాయి కుమార్ గౌడ్,ఆకుల మల్లేశం,బనావత్ రమేష్,జ్యోతి సంతోష్,ఉప సర్పంచ్ లు,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎంపిడిఓ చిరంజీవి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ సంధ్యారాణి,కోల శ్రీనివాస్,డిసిసి జిల్లా కార్యదర్శి యం ఏ ముఖీధ్,జిల్లా పార్టీ ఎస్టీ సెల్ సురేందర్ నాయక్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,సర్పంచ్ లు ప్రసాద్,మహేందర్, గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్,సర్పంచులు,నాయకులు, ఎక్సైజ్ అధికారులు మండల గ్రామ నాయకులు గౌడ సంఘం సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరువు నివారణకు... ప్రాణహిత జలాలను వినియోగించాలి

**మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల: జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే అవకాశం ఉన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం మేడిగడ్డ దిగువకు ప్రవహిస్తున్న ప్రాణహిత నది జలాలను కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా ఎగువనున్న అన్నారం, సుందిల్లా, ఎల్లంపల్లి బ్యారేజీలకు ఎత్తిపోసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నీటిని వినియోగించడం ద్వారా హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, వరంగల్, ఆదిలాబాద్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల తాగునీరు, సాగునీటి అవసరాలను కొంత మేర తీర్చవచ్చని వారు అభిప్రాయపడ్డారు. రామగుండం ఎన్టీపీసీ, సింగరేణి, జెన్‌కో వంటి సంస్థలకు కూడా అవసరమైన నీటి సరఫరా సాధ్యమవుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. రిటైర్డ్ ఇంజినీర్లు ఇచ్చిన సాంకేతిక సూచనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని, ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం కంటే రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి సారించాలని సూచించారు.ప్రాణహిత నది ప్రవాహం తగ్గిన సందర్భంలో కూడా కన్నెపల్లి పంప్ హౌస్ దిగువన తాత్కాలికంగా ఇసుక బస్తాలతో రింగ్ బండ్ ఏర్పాటు చేసి నీటిని మళ్లించి ఎత్తిపోసే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజినీర్లు పేర్కొన్నారని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలో నీటి నిల్వ మరమ్మతుల అనంతరం మాత్రమే చేపట్టాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రవాహ పరిస్థితులను అనుసరించి కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశాలను కూడా పరిశీలించవచ్చని తెలిపారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ప్రాణహిత జలాలను అన్నారం, సుండిల్లా, ఎల్లంపల్లి బ్యారేజీలకు తరలించి రైతాంగం, ప్రజలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

# వర్షపు నీటి సంరక్షణ అందరి బాధ్యత.

**హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్.**



**హుస్నాబాద్ జులై 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన క్యాచ్ ద రైన్ కార్యక్రమంలో భాగ ంగా హుస్నాబాద్ పురపాలక సంఘ కమిషనర్ టి. మల్లికార్జున్ కంపోస్ట్ షెడ్ వద్ద పారిశుద్ధ్య సిబ్బందితో వర్షపు నీటి సంర క్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ ప్రాముఖ్యతను వివరించి, వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలకు కూడా రైన్ వాటర్ హార్వెస్టింగ్ విధానంపై విస్తృతం గా అవగాహన కల్పించి, ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టేలా ప్రోత్సహించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, జవాన్లు శ్రీకాంత్, నవీన్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం

### గ్రీవెన్స్ డేలో ప్రజా సమస్యలపై స్పందించిన ఎస్పీ

**జగిత్యాల, జూలై 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 15 మంది అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, చట్టపరంగా న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చట్ట పరిధిలో పరిష్కరించగల అంశాలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో నిర్లక్ష్యం లేదా లోపాలకు తావు లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన,జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల: జులై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నారని తెలిపారు. శాఖల వారీగా స్వీకరించిన అర్జీలపై అధికారులు సానుకూలంగా స్పందించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 87 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జాతీయ జల మిషన్ - క్యాచ్ ద రైన్ కార్యక్రమంలో భాగంగా నీటిని ఆదా చేయడం, ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, వర్షపు నీటిని సేకరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు జల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

### మౌలిక వసతులపై ఎంఈవో ఆరా.. పరిశుభ్రతకు ప్రాధాన్యం



**పటాన్‌చెరు/కల్హేర్, జూలై 13 (తెలంగాణ వాణి):**

కల్హేర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి బి. సురేష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాపర్తి, మీర్‌కాన్‌పేట్, పొమ్యా నాయక్ తండా, కొత్త తిరుగు తండా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, భవనాల పరిస్థితిని పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. న్ని పాఠశాలల్లో బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులకు ఉదయం తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ అందించాలని సూచించారు. రెండో విడత పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి చేరాయని, ప్రధానోపాధ్యాయులు వెంటనే తీసుకెళ్లి విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. రాపర్తి పాఠశాలలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన ఎంఈవో, స్కావెంజర్ సహాయంతో వాటిని పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి



**ములుగు,జులై13(తెలంగాణ వాణి):**

ములుగు జిల్లా వెంకటపూర్ లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల నమోదు అధికారి,ఆర్డీవో కృష్ణవేణి వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట,బూర్గుపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ,బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత బీఎల్ఓలకు ఆదేశించారు.

# మహా శైవా క్షయోగం సందర్భంగా శివాలయంలో అభిషేకాలు

**రాజాపేట జూలై 13 (తెలంగాణ వాణి విలేకరి)**



అతి పవిత్రమైన 100 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా శైవాక్షయోగం మాస శివరాత్రి ప్రత్యేకమైన రోజు పరమశివుడికి ఇష్టమైన సోమవారం రోజు రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తులు త్రిదల బిల్వం తో శ్రీ స్వామివారికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ పర్యవేక్షణలో పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మాస శివరాత్రి విశిష్టతను వివరించారు. రాజాపేట పిఎసిఎస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ భాగ్య లక్ష్మి పుణ్య దంపతులు కుమారుడు సాయి మనోజ్ కుమార్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉప్పల మనీష్ కుమార్ లు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలోని అనుబంధాలయమైన పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శివంగిలింగానికి నారికేల జల అభిషేకం, స్ఫటిక లింగ దర్శనం శివ కుటుంబ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శివాలయంలో అర్చక స్వాములు గోత్ర నామార్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం జరిగింది. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి స్వయంభువుల దర్శనం చేసుకున్నారు.

## ములుగు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు నూతన ఎస్సై

- ములుగులో ఉత్తమ పోలీసింగ్ అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష
- ప్రజా భద్రతకు అంకితభావంతో పనిచేస్తానన్న ఎస్సై వెంకటేష్



**ములుగు,జులై13 (తెలంగాణ వాణి)**
ములుగు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా నూతనంగా నియమితులైన ఎస్ వెంకటేష్ ములుగు జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగులో ఫ్రెండ్లీ పోలీసింగ్ తో పాటు నేరస్తులతో కఠిన వైఖరి ప్రదర్శించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఉత్తమ పోలీసింగ్ అమలు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకానికి ఉన్నతాధికారులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేస్తూ,ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు

## మున్సిపల్ కార్యాలయంలో జల ప్రతిజ్ఞ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, జులై 13, ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
జమ్మికుంట, సోమవారం: జమ్మికుంట మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నీటి సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో కలిసి జల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నీటిని పొదుపుగా, తెలివిగా వినియోగిస్తాను. ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తాను. 'జల్ శక్తి అభియాన్ -- వర్షాన్ని పట్టుకోండి' ప్రచార కార్యక్రమానికి నా పూర్తి సహకారం అందిస్తాను. నీటిని అమూల్యమైన సహజ వనరుగా భావించి బాధ్యతాయుతంగా ఉపయోగిస్తాను. నీటిని వృథా చేయకుండా నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారిలో కూడా అవగాహన కల్పిస్తాను. ఈ భూమి మనది, దానిని సంరక్షించడం మనందరి బాధ్యత. కలిసికట్టుగా జల సంరక్షణను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుదాం" అని ప్రతిజ్ఞ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వనరులను పరిరక్షించడం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించి భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా కాపాడాలని పట్టణ ప్రజలకు వారు పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించి, వర్షపు నీటి సంరక్షణతో పాటు నీటి వృథాను నివారించే చర్యలను ప్రతి కుటుంబం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. రాజిరెడ్డి, టీపీఓ శ్రీధర్, రాజ్‌కుమార్, దీపిక, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భాస్కర్, రమేష్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనమోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ శాఖ




**నాగిరెడ్డిపేట మండలం జూలై 13:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలో సోమవారం రోజున నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు . వరమోక్ష కార్యక్రమంలో భాగంగా పూర్వకట్ట సమీపంలో 500 కు పైగా ఈతముక్కలను నాటడం జరిగింది. అలాగే మొక్కలను నాటి మొక్కలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి ఎక్సైజ్ ఏంటి షాకీర్ అహ్మద్ , సిబ్బంది ,సురేష్ , వెంకటేష్ , నాగరాజు , గౌడ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అసత్య ప్రచారం మానుకోవాలి.

**బుర్ర ప్రభాకర్ గౌడ్ అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.**

**హుస్నాబాద్ జూలై 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**



గౌరవెల్లి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు రాజకీయ దురుద్దేశంతోకూడుకున్నవని కాంగ్రెస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. 2007లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టును పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ పూర్తి చేసిన ప్రభుత్వం గౌరవెల్లిని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజక వర్గం లో విద్య, వైద్యం, సాగునీరు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు అలాంటి అసత్య ప్రచారాల ను నమ్మవద్దని బుర్ర ప్రభాకర్ గౌడ్ కోరారు.

# అంతర్జాతీయ సదస్సులో వక్తగా గీతం అధ్యాపకురాలు

### గోవాలో జరిగిన ఐసీటీ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్

**పటాన్ చెరు, జూలై 13, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
: హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఏఐఎంఎల్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, గోవాలోని తాజ్ వివాంటాలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగిన 11వ అంతర్జాతీయ ఐసీటీ సదస్సు, అవార్డుల ప్రదానోత్సవంలో గీతం తరఫున ఆహ్వానిత వక్తగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. వివిధ రంగాలలో స్మార్ట్, అనుసంధానిత, సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) పరివర్తనాత్మక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రొఫెసర్ పర్వేకర్ ఒక విశ్లేషణాత్మక ప్రసంగం చేసినట్టు తెలియజేశారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో



ఐవోటీ కి పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ ప్రసంగంలో నొక్కి చెప్పారన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై చర్చించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, సహకార పరిశోధనలకు అవకాశాలను అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధులను ఒక చోట చేర్చిందని తెలిపారు. ఆవిష్కరణలను, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడంలో అంతర్విషయ పరిశోధన, బలమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఈ సదస్సు చాటిచెప్పిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పరిశోధకులు, నిపుణుల అత్యాధునిక పరిశోధన కృషిని కూడా ప్రదర్శించినట్టు తెలియజేశారు. ప్రొఫెసర్ పర్వేకర్ భాగస్వామ్యం, నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించడం, ఆవిష్కరణలు పెంపొందించడం, వర్ధమాన సాంకేతికతలపై ప్రపంచ చర్చలకు దోహదపడటం పట్ల గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులలో గోవా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తొలి మహిళా అధ్యక్షురాలు ప్రతిమా గౌరీష్ ధోండ్; మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఏఐటీ) చైర్మన్, సలహాదారు, మెంటర్, అధ్యక్షుడు నితిన్ కుంకోలియంకర్, బెల్ గ్రేడ్ లోని సింగిడునమ్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్, ఏఐ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ మిలన్ టూబా తదితరులు ఉన్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 15 రోజుల్లో అర్హులందరికీ అక్రిడిటేషన్‌లు

- టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర స్పందన
- ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రాష్ట్రస్థాయి బస్ పాస్ లు, ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...
- జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ భారీ ఆందోళన
- 15న హైదరాబాద్ సమాచార భవన్ ఎదుట ఆందోళనకు తరలి రావాలి
- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో, జూలై 13 (తెలంగాణ వాణి)**
పెండింగ్ లో ఉన్న అక్రిడిటేషన్ లు 15 రోజుల్లో ఇస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా సమాచారశాఖ అధికారికి ఆదేశాలు జారీచేశారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - 2843) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముందు సోమవారం వందమందికి పైగా జర్నలిస్టులు గంటసేపు భారీ ఆందోళన నిర్వహించారు.

**-- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆగదు :**
**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**
జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరాటం నిర్వహిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. 15న హైదరాబాద్ లోని సమాచార శాఖ కమిషనరేట్ వద్ద నిర్వహించే ఆందోళనకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రభుత్వం ఏర్పాటులోనూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులోనూ జర్నలిస్టులు క్రియాశీలకంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పనితీరుకు తగ్గట్టుగా రాత్రనకా, పగలనకా నిరంతరాయంగా పనిచేస్తున్న జర్నలిస్టులు నేడు చాలీచాలని వేతనాలతో.. ఆర్థిక ఇబ్బందుల నడుమ కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయే తప్ప.. ఆచరణలో పెట్టడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకూ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్ల ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వివిధ సర్టిఫికెట్ల పేరుతో రకరకాల కొర్రీలు పెట్టుతుండడం వల్ల పనిచేస్తున్న అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గం, మున్సిపల్ సెంటర్లలో పని చేస్తున్న రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వాసాగర్, సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, టీబీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుకొండ రవికిరణ్, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, స్టేట్, జిల్లా కమిటీ సభ్యులు చీనేని బాలకృష్ణ, సంతోష్ చక్రవర్తి, నలుబోల మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:జులై 13(తెలంగాణ వాణి)**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశిం చారు.సోమవారం కలెక్టరేట్ ఆడి టోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి,ఆర్డీవో షర్మిల,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో అత్య ధికంగా గృహ నిర్మాణ శాఖకు 59,కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.



**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి**
రాష్ట్ర గవర్నర్,సీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగ వంతం చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభ్యత్వ నమోదులో ఇప్పటికే రాష్ట్రం లోనే జిల్లా ముందు వరుసలో ఉందని ఉద్యోగులు స్వచ్ఛం దంగా సభ్యత్వం స్వీకరించా లని కోరారు.లక్ష్యం చేరుకున్న పలు శాఖల ఉన్నతాధికా రులను అభినందించారు. లక్ష్యం చేరుకో వాల్సిన మిగతా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లు,ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్య లు పరిష్కరిస్తూ ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నత అధికారులు నెలలో చేపట్టే క్షేత్రస్థాయి పర్యటనల వివరా లను సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.
జిల్లాలో వర్షాభావ పరిస్థితు లను ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్స హించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు,వార్డు ల వారీగా నెలకొన్న పారిశు ద్ధ్యం,కల్వర్టులు,రోడ్ల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొస్తే అవసరమైన నిధులు మంజూ రు చేసి పరిష్కారానికి చర్య లు తీసుకుంటామని ఆయా మండలాల అధికారులకు సూచిం చారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:జులై 13(తెలంగాణ వాణి)**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశిం చారు.సోమవారం కలెక్టరేట్ ఆడి టోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి,ఆర్డీవో షర్మిల,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో అత్య ధికంగా గృహ నిర్మాణ శాఖకు 59,కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.



**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి**
రాష్ట్ర గవర్నర్,సీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగ వంతం చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభ్యత్వ నమోదులో ఇప్పటికే రాష్ట్రం లోనే జిల్లా ముందు వరుసలో ఉందని ఉద్యోగులు స్వచ్ఛం దంగా సభ్యత్వం స్వీకరించా లని కోరారు.లక్ష్యం చేరుకున్న పలు శాఖల ఉన్నతాధికా రులను అభినందించారు. లక్ష్యం చేరుకో వాల్సిన మిగతా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లు,ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్య లు పరిష్కరిస్తూ ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నత అధికారులు నెలలో చేపట్టే క్షేత్రస్థాయి పర్యటనల వివరా లను సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.
జిల్లాలో వర్షాభావ పరిస్థితు లను ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్స హించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు,వార్డు ల వారీగా నెలకొన్న పారిశు ద్ధ్యం,కల్వర్టులు,రోడ్ల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొస్తే అవసరమైన నిధులు మంజూ రు చేసి పరిష్కారానికి చర్య లు తీసుకుంటామని ఆయా మండలాల అధికారులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**జమ్మికుంట, జులై 13 : (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని 15వ వార్డు కేశవపూర్ కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌లో సోమవారం విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి వేయించారు. ఈ కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ పాతాకాల మౌనిక-- అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు నులిపురుగుల నివారణ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థినులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు



## మండలం ప్రభుత్వ విద్యాలయాల్లో నులిపురుగుల మాత్రల పంపిణీ



**నాగిరెడ్డిపేట మండలం జులై 13:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్రవ్యాప్తంగా సోమవారం రోజున నులిపురుగుల మాత్రలను పంపిణీలో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రమే పంపిణీ చేశారు . తెలంగాణ మోడల్ పాఠశాలలో గోపాల్పేట సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ పాల్గొని డి వార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు . అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైద్య సిబ్బంది మాత్రలను పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల సిబ్బంది నులిపురుగుల మాత్రలను స్వీకరించి విద్యార్థులకు పంపిణీ చేశారు . నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం , వాంతులు విరేచనాలు పలు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు . ఇలాంటి రోగాల బారిన పడకుండా ఉండడానికి డీవార్నింగ్ మాత్రలు తూచ తప్పకుండా వేసుకోవాలని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యులు సృజన్ కుమార్ , సిబ్బంది సునంద , ఏఎన్ఎంలు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ప్రజావాణి దరఖాస్తుల పరిశీలనే ముఖ్యం
### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా జూలై 13 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులను కలెక్టరేట్ మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్ స్వీకరించారు . ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 76 పైగా దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు . ఇందులో భాగంగా భూభారతి సమస్యల పరిష్కారం కోసం 32 దరఖాస్తులను , పెన్షన్ల మంజూరు కోసం 10 దరఖాస్తులను , పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం 12 దరఖాస్తులను , పలు సమస్యల పరిష్కరించాలని 22 దరఖాస్తులను స్వీకరించినట్లు జెసి తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జెసి మాట్లాడుతూ.... దరఖాస్తులను స్వీకరించడం ముఖ్యం కాదు పరిష్కరించడమే ముఖ్యం అన్నారు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణిలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా బాటలు వేయాలని అలాగే న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , సంబంధిత శాఖల అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాలపల్లిలో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన..



**హుస్నాబాద్ రూరల్ జూలై 13తెలంగాణ వాణి )**
హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆరుతడి పంటల సాగు, మేలురకం పత్తి ఎంపికపై రైతులకు అవగాహన కల్పిస్తూ సలహాలు, సూచనలు అందించారు. గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రైతులకు పంటల నిర్వహణ, అధిక దిగుబడులు సాధించే పద్ధతులపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ (EGS) కూలీలతో గ్రామ చెరువులో ఫిష్ ఫండ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**సర్ నమోదు వేగవంతం చేయాలి....**
గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నరాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సరోజన, పంచాయతీ కార్యదర్శి దివ్య పాల్గొని ఓటర్లకు అవసరమైన వివరాలు తెలియజేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.

## పండ్ల దుకాణంలో అగ్నిప్రమాదం

**-మంటల్లో దగ్ధమైన పండ్లు, సామగ్రి.. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది**

**వనపర్తి : జూలై 13, (తెలంగాణ వాణి ప్రతినిధి )**



వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ పండ్ల దుకాణంలో సోమవారం అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో దుకాణంలోని పండ్లతో పాటు ఇతర సామగ్రి అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అధికారులు పూర్తి వివరాలను వెల్లడించాల్సి ఉంది.

# కర్షకుడి కంట కన్నీరు....

- వాన మబ్బులు వెలవెలా , రైతన్న విలవిల
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- సాగుకు కరువైపున నీరు
- వాన పడక కర్షకుడికి పాట్లు తప్పవా..?





**కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం జూలై 13 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సాగుకు సన్నద్ధమైన కర్షకుడు. వాన లేక విలవిల పోతున్న రైతు . అన్నమో రామచంద్రా అని మొరపెట్టుకున్న.... కనుకరించని వరుణుడు.... సాగుకు తప్పవా తిప్పలు అన్నట్టు రైతు విలవిల పోతున్నారు . నారు పోసి నాటుకు వచ్చిన సగం కాలం గడిచే సమయానికి కూడా వాన రాక సాగకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి . నిండు వానకాలానికి కూడా ఎండలు భగవంతున్నాయి . భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి . వరి నాట్లు వేసిన పంట పొలాలు నీరందక ఎండిపోతున్నాయి . సాగుకు బోర్ల కాడ తప్ప... కాల్వ కింద సాగుకు రైతన్న ఎదురుచూపు . మేఘాలు కమ్మకోవు .. వానలు రావు అన్న సందేహంలో కర్షకుడు ..?
మండలంలోని పోచారం ప్రాజెక్టు ఆధారంగా పంట పొలాలను సాగు చేసే రైతులకు నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . ప్రాజెక్టులు మైదానం తప్ప నీరు ఎక్కడ కనిపించకుండా పోయింది. వరుడు ఎప్పుడు వరిస్తాడు... ప్రాజెక్టును ఎప్పుడు నింపుతాడు అన్నట్టు ఎదురుచూస్తున్నారు రైతులు . ప్రాజెక్ట కింద 10500కు పైగా ఎకరాల భూములు ఆయకట్టు కింద వరి సాగుకు ప్రాజెక్టు ప్రాణాదారం . ఈ ప్రాణాధారంమే డెడ్ స్టోరేజ్ కి చేరడంతో రైతుకు సాగు కష్టమని చెప్పొచ్చు... ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1.820 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.103 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది . ప్రస్తుతం అలముకున్న ఎండలు , గాలి ద్వారా నీరు ఇంకా అడుగంటే ప్రమాదంలో ఉంది . ప్రాజెక్టు కింద సాగు కోసం రైతన్న , నారు కోసం నాటు కోసం ఎదురు కాపులు కాస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే రైతులు వర్షం కోసం ఆకాల్సిందేల ఉంది. వర్షం ఎప్పుడు వచ్చినో పంట ఎప్పుడు వేసేనో అన్నట్లుగా ఉంది .
మండలంలోని పలు గ్రామాలలో బోరు బావుల వద్ద గత కొన్ని రోజుల కింద కురిసిన వర్షానికి నాటు వేయగా.... ఇప్పుడు ఎండ తీవ్రతకు నీరు అందక ఎండిపోతున్నాయి . తొందరపడి ఆగమయ్యానా అన్న ఆలోచనలు మిగిలిపోయిన కర్షకుడు . భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి . పలు గ్రామాల్లో నీరందక వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రజలకు గ్రామ పంచాయితీ అధికారులు నీటిని అందిస్తున్నారు .

## శాశ్వత నాన్‌వెజ్ మార్కెట్ భవనాన్ని పూర్తి చేయాలి

**హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్**

**హుస్నాబాద్ జూలై 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఎల్లమ్మ బజార్ రోడ్డులో పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా సుమారు 20 మంది ముదిరాజ్ చేపల వ్యాపారులు తమ కులవృత్తి గా చేపలు విక్రయిస్తూ జీవనోపాధిపొందుతున్నారు. వీరితో పాటు మరో 15 మంది కార్మికులు కూడా ఈ వ్యాపారంపై ఆధారపడి కుటుంబాలను పోషిస్తున్నారు.ప్రస్తుతం అదే ప్రాంతంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో, నిర్మాణపనులకుఆటంకంకలుగుతుందనే కారణంతో చేపల వ్యాపారుల ను అక్కడి నుంచి వెళ్లాలని కాంట్రాక్టర్ ప్రతినిధులు సూచించినట్లు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న హుస్నాబాద్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రవీందర్ ఆ స్థలాన్ని సందర్శించి చేపల వ్యాపారుల సమస్యలను తెలుసు కున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఎన్నో ఏళ్లుగా అక్కడే చేపల విక్రయాలు చేస్తున్న వారిని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా తొలగించడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు కొనసాగించే క్రమంలో వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు తక్షణమే సమీపంలో తాత్కాలిక స్థలాన్ని కేటాయించి, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. 2022లో రూ.2.75 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసిన నాన్‌వెజ్ మార్కెట్ భవనం ఇప్పటికీ అసంపూర్తి గాఉండడంబాధాకరమన్నారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో, అదేసమయంలో అసంపూర్తి గా ఉన్న నాన్‌వెజ్ మార్కెట్ భవనాన్ని కూడా పూర్తి చేసి చేపల వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు కేటాయించాలనిప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను కోరారు.స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకుని మా చేపల వ్యాపారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, నాన్‌వెజ్ మార్కెట్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి శాశ్వత వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలికంగా సరైన స్థలం, అవసరమైన సౌకర్యాలు కల్పించి, అనంతరం నాన్‌వెజ్ మార్కెట్ భవనం పూర్తయినతర్వాతఅందులో శాశ్వతంగా షాపులు కేటాయించాలని చేపల వ్యాపారులు మున్సిపల్ అధికారులను కోరారు.

## ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల: జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



కేంద్రీయ విద్యాలయం భూమిపూజ కార్యక్రమం అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. అభివృద్ధి అంశాలపై వాస్తవాలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదని విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, మంత్రులు, పార్లమెంట్ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ జగిత్యాల అభివృద్ధికి నిధులు తీసుకొస్తున్నానని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలలో జగిత్యాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నానని పేర్కొన్నారు.కేంద్రీయ విద్యాలయం భూమిపూజకు ఎంపీ రారని, ప్రారంభోత్సవానికి మాత్రమే వస్తారని చెప్పడం అవగాహన లేని వ్యాఖ్య అని అన్నారు. ప్రజలు తిరస్కరించారని చెబుతూనే మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను విస్మరించడం బాధాకరమన్నారు.జగిత్యాలలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిని అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. జగిత్యాల ప్రజలే తనకు అండగా నిలిచారని, మొదట తక్కువ మెజారిటీతో, ఆ తర్వాత వరుసగా మంచి మెజారిటీలతో గెలిపించారని గుర్తు చేశారు. ఏడు సంవత్సరాల తర్వాత ఎంపీగా కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకురావడం తప్ప పెద్దగా చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గురుకుల పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్ కళాశాల, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పోలాస కళాశాల నూతన భవనం వంటి అనేక విద్యాసంస్థలు జగిత్యాలకు వచ్చాయని తెలిపారు. భారతదేశంలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందన్నారు. చలిగల్ గ్రామంలో రైతుల నుంచి భూమి సేకరించి కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సహజ వ్యవసాయ అభివృద్ధి, రైతులకు యూరియా పంపిణీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన విధానాలపై కూడా ఎంపీకి సరైన అవగాహన లేదని విమర్శించారు."పనులు తక్కువ.. మాటలు ఎక్కువ. ఇకపై ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదు" అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## క్రమశిక్షణతో క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి.**

**హుస్నాబాద్ జూలై 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎస్ ఏ టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం హుస్నాబాద్ మినీ స్టేడియం లో ఉత్సాహంగా జరిగింది. సిద్దిపేట జిల్లా డీవైఎస్వో వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించినఈకార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన అథ్లెటిక్స్ కోచ్ రాజేష్, ఫెన్సింగ్ కోచ్ ఫణీంద్ర, వాలీబాల్ కోచ్ రిషిందర్ విద్యార్థులకు జనరల్ వార్మప్, కండిషనింగ్ వ్యాయామాలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా సాధ్యమవుతుందని వివరించారు.ఈకార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యంవహించే స్థాయికి ఎదగాలని విద్యార్థుల కు సూచించారు. ఎంఈఓ బండారి మనీలా చదువుతో పాటు క్రీడలను సమన్వయం చేసుకుంటే ఉన్నత లక్ష్యాలు సాధించ వచ్చన్నారు. క్రీడలు ఆరోగ్య వంతమైనసమాజనిర్మాణాని కిదోహదపడతాయన్నారు.హుస్నాబాద్ బాలుర, బాలికల, మోడల్ స్కూల్, బెజ్జంకి మైనారిటీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని వార్మప్, కండిషనింగ్ వ్యాయామాలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, కౌన్సిలర్ సిహెచ్. అనూష,జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి జె. వెంకట నర్సయ్య, పిడి ఆర్.శ్రీనివాస్, కబడ్డీ కోచ్ కృష్ణ, పలువురు పీడీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు లేక అల్లాడిపోతున్న గ్రామ ప్రజలు

**దేవుడు కరుణించి వర్షాన్ని ప్రసాదించాలని వేడుకొంటూ**

**సాంబశివాలయానికి వరద పాషాన్ని సమర్పిస్తున్న చిన్నాపూర్ గ్రామ ప్రజలు**



**జగిత్యాల/ బుగ్గారం :13 జులై (తెలంగాణ వాణి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో గ్రామ రైతులకు సరియైన సకాలంలో వర్షాలు లేక పంట చేలల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితిని తట్టుకోలేక అల్లాడిపోతున్న గ్రామ రైతులు వర్షాలు కురవాలని పంటలకు సరైన సకాలంలో దేవుడు వరప్రసాదంగా వర్షం అందించాలని చిన్నాపూర్ గ్రామం యాదగిరి చెరువు దగ్గరి సాంబశివాలయములో శివయ్యకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం చేసి వరద పాశం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉప సర్పంచ్ సట్టా శ్రీను, బియ్యాల రాజేశ్వర్ రావు, ఎనగంటి కొమరయ్య, ఏనుగంటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభం



**జమ్మికుంట, జులై 13, ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
: జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, ప్రొఫెసర్ ఖాసీం, ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై పెట్రోల్ పంపును ప్రారంభించారు. అనంతరం వారు నిర్వాహకులు బోయిని సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పెట్రోల్ పంప్ ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన ఇంధన సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇండియా సేలార్ నీ అభినందించిన ఎమ్మెల్యే



**వనపర్తి : జూలై 13, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వచ్చేనెల ఆగస్టు 4/8/2026 నుండి 8/8/2026 వరకు మలేషియా లో జరుగుతున్నటువంటి ఏషియన్ సేలింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు భారతదేశం తరపు నుండి అండర్ 19 సీనియర్ విభాగంలో వనపర్తి పట్టణ టీచర్స్ కాలనీకి చెందిన కలవరాల అభిరామ్ సన్నాఫ్ కరాటే శేఖర్ ఎంపికయ్యారు. అందుకుగాను పట్టణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇండియా సేలైర్ అభిరామ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో 26 వార్డు కౌన్సిలర్ విజయ్, బాక్సింగ్ కోచ్ పురుషోత్తం గౌడ్, కరాటే ఽ కిక్ బాక్సింగ్ కోచ్ కరాటే శేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




**టేకులపల్లి:తెలంగాణవాణి,జూలై 13**
సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డివామింగ్ డే ) సందర్భంగా కోయగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలనందు నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ మాత్రలు పిల్లలలో నులిపురుగుల సమస్యను నివారించి,ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, మెరుగైన పోషకాహార శోషణకు,విద్యాభ్యాసంలో చురుకుదనానికి దోహదపడతాయని తెలిపారు.ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్ర బోస్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు నీరు నిలిపివేత వివాదం..

### ఎమ్మెల్యే ఆదేశాలతో విడుదల



**వైరా, జూలై 13 (తెలంగాణ వాణి):**



వైరా ఎడమ కాల్వకు మూడు రోజుల పాటు సాగునీరు విడుదల చేయబోమని, “ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి” అంటూ నీటిపారుదల శాఖకు చెందిన ఓ అధికారి రైతులతో వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వెంటనే డీఈ నాగబ్రహ్మయ్యకు ఫోన్ చేసి అర్థగంటలోపు ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు వెంటనే నీటిని విడుదల చేశారు. కాల్వల్లో పూడికతీత పనుల్లో అధికారుల నిర్లక్ష్యమే సమస్యకు కారణమని రైతులు ఆరోపించారు. నారుమళ్లకు సాగునీరు అందించిన తర్వాత పూడికతీత పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు రైతుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం





**చౌటుప్పల్, జులై 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాక చిరంజీవి, దేప రాజు, చింతల సాయిలు, వైద్యాధికారి సుమన్ కళ్యాణ్, ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి.

### - ప్రజావాణిలో కలెక్టర్ కు వార్డు సభ్యుల ఫిర్యాదు.

**చౌటుప్పల్, జులై 13 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండలం , అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ లో దివీస్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ 98 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులలో సర్పంచ్ మల్లేష్ గౌడ్ తెలంగాణ పంచాయత్ రాజ్ - 2018 చట్టాన్ని ఉల్లంఘించారని ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆరోపించారు. సోమవారం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా విధులను ఉల్లంఘన చేస్తూ, అధికార దుర్విని యోగంకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ అనుచరులకు మద్దతు ఇస్తూ గ్రామ పంచాయతీ భూములను , రోడ్లను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడ వలసిన సర్పంచ్ రోడ్డు ఆక్రమణకు ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పలు అక్రమాలకు పాల్పడుతున్న అంకిరెడ్డిగూడెం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డుపై అక్రమంగా నాటిన కడీలు తొలగించాలని ఆగిపోయిన గ్రామ సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి , అభివృద్ధి పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వలందాసు మహేష్ , వార్డు సభ్యులు బత్తుల అనూష , పాలెం వెంకటేష్ , ముద్దం లింగస్వామి , దొడ్ల అండాలు , దండుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ ఈశ్వరమ్మ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -- వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జులై 13(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ... యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీసీ మహిళను అవమానించేలా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కి, యాదవ జాతికి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించబోమని, బీసీ సమాజం ఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, నియోజవర్గ నాయకులు కట్కూరి శ్రీకాంత్, బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, కిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## హసన్‌పర్తిలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం

**హసన్‌పర్తి, జూలై 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్‌పర్తి మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్ ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల ఆధారిత, బాలకేంద్రిత, సురక్షిత, ఆనందదాయక అభ్యసన విధానం ద్వారా చిన్నారులకు సులభంగా విద్య అందించవచ్చని అన్నారు. ప్రథమ తరగతిలో చేరే ముందు అవసరమైన పాఠశాల సిద్ధత నైపుణ్యాలను ప్రీ ప్రైమరీ తరగతుల్లోనే పిల్లలు అలవర్చుకుంటారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వెనుకబడిన విద్యార్థుల అభ్యాస



నైపుణ్యాలను ఎఫ్ఎల్ఎన్ మిషన్ ద్వారా మెరుగు పర్చాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు నీరజ, దేవమ్మ, పున్నం చందర్, ప్రీ ప్రైమరీ టీచర్ శ్రావణి, సీఆర్‌పీ రాజ్‌కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి

### ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుశరాముడు మాదిగ

**వనపర్తి : జులై 13, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా, ఖిల్లా ఘణపురం మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్ భవనం 55 ఏళ్ల క్రితం నిర్మించబడినదని, ప్రస్తుతం విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ కి వినతిపత్రం అందజేశారు.హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలని గత 8 సంవత్సరాలుగా వార్డెన్ ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పరిశుభ్రత వంటి మౌలిక వసతుల కొరత ఉందని, రాత్రి వేళల్లో పైకప్పు నుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయని తెలిపారు. వర్షాకా లంలో గదుల్లోకి వర్షపు నీరు కారడంతో విద్యార్థులను డైనింగ్ హాల్లో పడుకోబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.విద్యార్థుల



ఆరోగ్యం, భద్రత మరియు విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు వెంటనే కొత్త భవనం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేశారు. అధికారులు హాస్టల్‌ను స్వయంగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, తాడిపత్రి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న పాల్గొన్నారు.

## బాయర్ కంపెనీ నూతన ఉత్పదాన “ట్రాన్స్” ఆవిష్కరణ

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( జూలై 13) :**
వ్యవసాయ రంగంలో నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న బాయర్ కంపెనీ నూతన వ్యవసాయ ఉత్పదాన “ట్రాన్స్” ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ ది ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు.వరంగల్ శివనగర్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అశోక్ రెడ్డి,విక్రమ్,సతీష్,శివేష్ లతో పాటు ఎరువులు--పురుగుమందుల వ్యాపారులు,డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి నాగుర్ల వెంకటేశ్వర్లు మరియు సంస్థ







ప్రతినిధులు మాట్లాడుతూ, “ట్రాన్స్” ఉత్పత్తి ఆధునిక వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిందని ,పంటల ఆరోగ్యవంతమైన పెరుగుదలతో పాటు అధిక దిగుబడులు సాధించేందుకు ఇది రైతులకు ఉపయోగపడుతుందని,పత్తి పంటలో వచ్చే ప్రధాన రసం పీల్చే పురుగుల నివారణ కోసం,పేనుబంక,పచ్చ దోమ మరియు తెల్ల దోమ పురుగులు నివారణను, రసం పీల్చడాన్ని త్వరగా ఆపి,వాటి సంఖ్యను వెంటనే తగ్గించడంతొ పాటు పంటను దీర్ఘ కాలం గా రక్షిస్తుందని తెలిపారు.ట్రాన్స్ వినియోగ విధానం,మోతాదు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీలర్ లకు అవగాహన కల్పించారు .కార్యక్రమంలో పాల్గొన్న డీలర్లు కొత్త ట్రాన్స్ పై ఆసక్తి వ్యక్తం చేసి,తమ సందేహాలను సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

## ఏకలవ్య పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**అశ్వరావుపేట, జూలై 13 (తెలంగాణ వాణి):**
ములకలపల్లి మండలం మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ప్రారంభించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటిస్తూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మాత్రలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం అస్వస్థతతో ఉన్న విద్యార్థులను పరామర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని తరగతుల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.



కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనే ధ్యేయం

### కాళేశ్వరం ఎస్ఐఆర్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు.



**మహాదేవపూర్ జూలై 13 తెలంగాణ వాణి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ పార్టీ కాళేశ్వరం నాయకులు సోమవారం పాల్గొన్నారు. గ్రామంలోని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వారు. దగ్గరుండి పరిశీలించారు.?ఓటరు జాబితాలో తప్పులను పూర్తిగా నివారించాలి: కాళేశ్వరం రెండవ వార్డ్ సభ్యుడు నిట్టూరి మహేష్ మాట్లాడుతూ, ప్రస్తుత ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడంపై అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారదర్శకమైన ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, పేర్లు, వయస్సు, ఇంటి నెంబర్లు మరియు చిరునామాల్లో దొర్లిన తప్పులను పూర్తిగా తొలగించి ఒక స్వచ్ఛమైన ఓటరు జాబితాను రూపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బడికెలా మహేందర్, చకినారపు శేషి కుమార్, రాదండి దుర్గారాజు,తదితరు పాల్గొనడం జరిగింది.

## జాతీయ సమైక్యత శిబిరానికి ముగ్గురు క్యాడేట్స్ ఎంపిక.

### ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ.



**హనుమకొండ జులై 13 (తెలంగాణ వాణి టౌన్)**
స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏపీ అండ్ తెలంగాణ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరానికి ముగ్గురు క్యాడెట్స్ కళాశాల నుండి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. . భారత సమైక్యత శిబిరానికి ఎండి అదన్ మహమ్మద్ అలీ, గడ్డం అక్షిత, విష్ణు వంశీ ఈరోజు అదిలాబాద్ జిల్లాకు బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిజాంబాద్ ఎన్ సి సి గ్రూప్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ క్యాంపుకు కళాశాల నుండి ముగ్గురు ఎంపీ కావడం ఎంత సంతోషంగా ఉందని ఈ క్యాంపులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, బీహార్ నాలుగు రాష్ట్రాల క్యాడెక్స్ వారి సంస్కృతి ,సంప్రదాయాలు, ఆచార కట్టుబాట్లు, విద్యారంగం ,ఉపాధి, సాంకేతిక పరిజ్ఞానం ,జీవన విధానం మరొకరు షేర్ చేసుకుని సమైక్య భావాన్ని చాటడం ఈ క్యాంపులో శిక్షణ ఇస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. క్యాంపు 10 రోజులు కొనసాగుతుంది. 14 జులై నుండి 23 జూలై వరకు అదిలాబాదులో నాలుగు రాష్ట్రాల క్యా డేట్స్ జాతీయ సమైక్యత శిబిరం ఏపీ అండ్ తెలంగాణ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. రాష్ట్రానికి జిల్లాకు మంచి ప్రతిభా కనబరిచి పేరు తీసుకురావాలని అభినందించిన వారు కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ,సెక్రటరీ వినయ్ కుమార్, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నెంబర్స్ మరియు ఎగ్జిబిషన్ సొసైటీ, హైదరాబాద్ వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ముంద్రాతి సదానందం, క్యాడే ట్స్, పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌కు అదనపు సమయం ఇవ్వాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు అదనపు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ కోరారు. సోమవారం బీఆర్ఎస్ సర్ కో ఆర్డినేషన్ కమిటీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడింది. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ద్వారా అర్హులైన వారి ఓట్లు పోకుండా చూడాలని అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీలో తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారని.. అన్ని జిల్లాల్లోనూ ఈ ప్రక్రియను పరిశీలించామని చెప్పారు. ఓటర్ మ్యాపింగ్ సరిగ్గా జరగలేదని.. ప్రజల్లోనూ అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఫామ్‌ల పంపిణీ అనుకున్న విధంగా లేదని తెలిపారు. ఇప్పటివరకు 37 శాతం మాత్రమే ఫారాలను నింపడం పూర్తయిందని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే విజ్ఞాపన పత్రాలు ఎన్నికల సంఘానికి ఇచ్చామని.. ఎస్ఐఆర్‌పై పూర్తిస్థాయిలో ఎన్నికల కమిషన్ రెడీగా లేదని అన్నారు. బీఎల్ఓలు నిర్లక్ష్యంగా ఉంటే ఇబ్బందులు తప్పవన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.సతీష్‌రెడ్డి, కమిటీ సభ్యులు సుమిత్రానంద్, అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన 'తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా'**



**యాదాద్రి భువనగిరి జిల్లా/కలెక్టరేట్ జులై 13 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని కలిసి వినతి పత్రం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా అందజేశారు. కలెక్టర్ వర్కింగ్ జర్నలిస్టల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించారు. టీజెఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపురాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ను పాతాళానికి తొక్కుతున్న రేవంత్ రెడ్డి

- పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పై నిషేధం
- రియల్టర్లకు ఆత్మహత్యలే శరణ్యం
- నందిమల్ల అశోక్‌జిల్లా మీడియా కన్వీనర్



**వనపర్తి : జూలై 13, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు క్రమేణా పుంజుకుంటున్న రియల్ ఎస్టేట్ ప్రభుత్వ నిర్ణయంతో రియల్ ఎస్టేట్ యజమానులు, మధ్యవర్తులు రోడ్డుపై పడాల్సివస్తుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ విమర్శించారు. గతంలో పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఎల్.ఆర్.ఎస్ ఫీజు కట్టుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించారు కొద్దిగా ఉపశమనం కలిగి రియల్టర్స్,మధ్యవర్తులు ఊపిరి పీల్చుకొని కాస్తో కూస్తో వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారని అశోక్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అకస్మాత్తుగా తేదీ 06.07.2026రోజు జి.ఓ నం.5509/2025ను తెరమీదికి తెస్తూ పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించడం దారుణమని నందిమల్ల అశోక్ ధ్వజమెత్తారు. స్వతహాగా ముఖ్యమంత్రి నేను రియల్ ఎస్టేట్ వ్యాపారి అని రియల్ ఎస్టేట్ రికార్డ్ స్థాయిలో అభివృద్ధిలోకి తీసుకొస్తానని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వ్యాపారం దారుణంగా నష్టపోయి అప్పులు చెల్లించలేక రియాల్టర్స్ ఆత్మహత్యలు చేసుకున్నారు. రియల్ ఎస్టేట్ పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది మధ్యవర్తులు, ఏజెంట్లు ఉపాధిలేక సతమత మవుతున్నారని అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.
ఒకనాడు ఏకరం కోటి రూపాయలు పలికిన ధరలు దారుణంగా పడిపోయి లక్షలకు కూడా ఎవ్వరూ కొనడం లేదని ఈ ప్రభావం అన్ని వ్యాపారాలపై పడి ప్రజల జీవన ప్రమాణాలు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై అల్లాడుతున్నారని మార్కెట్లో ఒక్క రూపాయి కూడా అప్పు పుట్టక ఉన్న భూములు అమ్ముడుపోక తమ పిల్లలకు వివాహాలు, ఇంటి నిర్మాణాలు, పై చదువులు వాయిదా వేసుకొని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జి.ఓ ఉపసంహరించుకుని రియల్ ఎస్టేట్ పుంజుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు.

## 48 గంటల్లో దొంగతనం కేసు ఛేదించిన ఎల్లారెడ్డి పోలీసులు




**ఎల్లారెడ్డి, జూలై 13 (తెలంగాణ వాణి):**
లింగారెడ్డిపేట గ్రామంలో వృద్ధ మహిళల నుంచి బంగారు గొలుసు, వెండి కడెం దోచుకున్న కేసును ఎల్లారెడ్డి పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ డి. రాజారెడ్డి, ఎస్ఐ ఎన్. రాజు, సిబ్బంది నిందితుడు నీరుడి సాయిలును అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఒదితుడి వద్ద నుంచి 12 గ్రాముల బంగారు గుండ్ల తాడు, 40 గ్రాముల వెండి కడెం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ సుమారు రూ. లక్షగా పోలీసులు తెలిపారు. కేసును వేగంగా ఛేదించిన సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**నిర్మల్, జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల నులిపురుగులు నశించి, రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం విధిగా మాత్రలను తీసుకోవాలని అన్నారు. విద్యార్థులంతా ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు. వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీఈవో భోజన్న, ఇమ్యూనైజేషన్ అధికారి నయనా రెడ్డి, అధికారులు రవీందర్, ప్రిన్సిపల్స్ డానియల్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, జులై : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
చిన్న వయస్సు నుంచే పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణవాడలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల సమస్య వల్ల రక్తహీనత, తీవ్ర పోషకాహార లోపం ఏర్పడి, వారి శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నులిపురుగుల నిర్మూలనతోనే పిల్లలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఎదుగుతారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ వంద శాతం



మాత్రలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

**చిన్నారులకు అక్షరాభ్యాసం:**
అనంతరం, పాఠశాల ప్రాంగణంలో చిన్నారి విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలను ఒడిలో కూర్చోబెట్టుకుని అక్షరాలు దిద్దించి, విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడం మన అందరి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.
అనంతరం ఎస్.ఐ. ఆర్. ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫారాలను త్వరతితగిన స్వీకరించి డిజిటలిజేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని బి.ఎల్.ఓ, సూపర్వైజర్లను ఆదేశించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాధన, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వై.సి.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జులై : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 85 ఫిర్యాదులు అందాయి. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో



పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏవో ఎస్తేర్ వర్ణ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జులై : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని, పాఠశాలలు, కళాశాలలకు చెందిన ప్రతి బస్సు పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో పాటు అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత, విద్యార్థుల రవాణా భద్రత, బస్సుల్లో జరిగే ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాఠశాల, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులను తరలించే ప్రతి బస్సు పూర్తి స్థాయి ఫిట్‌నెస్‌తో ఉండాలని, బస్సుల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి భద్రతా పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి బస్సులో డ్రైవర్‌తో పాటు ఒక అటెండర్ తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు బస్సు ఎక్కే సమయంలో, దిగే సమయంలో, ఇంటి వద్ద దింపే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బస్సు నడిపే ప్రతి డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన విశ్రాంతి, తగిన నిద్ర అనంతరమే విధులకు హాజరై వాహనాలు నడపాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన డ్రైవర్లపై మాత్రమే కాకుండా సంబంధిత పాఠశాల లేదా



కళాశాల యాజమాన్యంపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. జాతీయ రహదారులపై అతివేగం అత్యంత ప్రమాదకరమని, సమయానికి పాఠశాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో వేగంగా బస్సులు నడపడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. రాంగ్ సైడ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలు తీవ్ర ప్రమాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. రైల్వే గేట్ల వద్ద ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, గేట్లు మూసి ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించరాదని సూచించారు. విద్యార్థులు ప్రయాణించే సమయంలో వారు బస్సు కిటికీల్లో నుంచి చేతులు, తలలు బయటకు పెట్టకుండా డ్రైవర్, అటెండర్ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. "చిన్నారుల ప్రాణాలు, వారి భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆశలు మీ చేతుల్లో ఉంటాయి. మీరు నడిపేది కేవలం బస్సు కాదు... అనేక కుటుంబాల భవిష్యత్తు. అందుకే ప్రతి ప్రయాణాన్ని అత్యంత బాధ్యతతో, అప్రమత్తంగా నిర్వహించాలి" అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టౌన్ సీఐలు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, ప్రణయ్ కుమార్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ తో ఆరోగ్యవంతమైన భావితరాలకు బాట: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:జూలై 13 (తెలంగాణ వాణి)**
పిల్లల్లో నులిపురుగుల నివారణ ద్వారా ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కరీంనగర్ నగరంలోని జెడ్పీహెచ్ఎస్ సుభాష్‌నగర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు అల్బెండ జోల్ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత,ఎదుగుద లలో



ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకో వడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వారు తీసుకునే పోష కాహారం శరీరానికి సక్రమంగా అందు తుందని పేర్కొన్నారు. జిల్లా లోని ప్రతి అర్హత కలిగిన బాలబాలిక ఈ మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవ త్సరాల వయస్సు గల పిల్ల లు,యుక్తవయస్కులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సమర్థ వంతంగా నిర్వహించా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ,రక్తహీనత నివారణ, పోషకాహార శోషణ మెరుగు దల లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, డీఎంహెచ్ఓ డా.బి.శ్రీరామ్, అదనపు డీఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, పీవో (ఎంహెచ్ఎన్),డీఐఓ, వైద్య ఆరోగ్య శాఖ అధికారు లు,విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ,స్థానిక నాయకులు,ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, జూలై 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచిం చారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫారాలను పరిశీలించిన లింగంపేట్ తహసీల్దార్



**ఎల్లారెడ్డి, జూలై 13 (తెలంగాణ వాణి):**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం మలోత్ తండా గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ ఫారాల నమోదును తహసీల్దార్ సురేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, అర్హులందరూ ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు ఎస్ఐఆర్ ఫారాల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, జీపీవో సాయిలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లో చేరిన శెట్పల్లి యువకులు



**ఎల్లారెడ్డి, జూలై 13 (తెలంగాణ వాణి):**
లింగంపేట్ మండలం శెట్పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన యువకులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. జాజాల సురేందర్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**నిర్మల్--భైంసా, జూలై 13 (తెలంగాణ వాణి):**
జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా భైంసాలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిని ఏటీఎంల వాడుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్

- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి
- తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపు

**మోడీ ప్రభుత్వ ప్రేమకు నిదర్శనం**

**కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం సింగరేణి ( ) గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పుడు విధానాల వల్లే సింగరేణి ఉద్యోగుల సంఖ్య 70 వేల నుండి 40 వేలకు పడిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదాయం గణనీయంగా తగ్గిన ఈ సమయంలో 'తాడిచర్ల-××' తో పాటు 'నైనీ కోల్ బ్లాక్' లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యేలా మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం.. కొండంత భరోసా ఇచ్చిందన్నారు. తాడిచర్ల బొగ్గు గనులను సింగరేణికి కేంద్రం కేటాయించిన సందర్భంగా కొత్తగూడెం క్లబ్లో బీజేపీ నిర్వహించిన 'భరోసా యాత్ర' సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాజీ ప్రధాని మాన్ మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ హయాంలో పెద్ద ఎత్తున బొగ్గు కుంభకోణం జరిగిందని, సింగరేణి కష్టాలను తీర్చేందుకు వేలం లేకుండా తాడిచర్ల-2 బొగ్గు బ్లాకును ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రేమతో కేటాయించిందని ఆయన అన్నారు. సింగరేణి దుస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ఇతర



కంపెనీలు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని బ్లాకులు తెచ్చుకున్నాయని, కానీ సింగరేణిని మాత్రం పట్టించుకోలేదని చెప్పారు.సింగరేణిని అడ్డుపెట్టుకుని పార్టీ ప్రయోజనం కోసం ఓటు బ్యాంకుగా చూసి, గత పదేళ్ల పాటు సంస్థను నాశనం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తెలంగాణ బిడ్డగా ప్రధాని మోడీ దృష్టికి సింగరేణి సమస్యలను తీసుకెళ్లి తాడిచర్ల-2 బ్లాకు కేటాయింపులో కృషి చేశానని, ఈ గడ్డ నుంచి ప్రధానికి కృతజ్ఞతలు



తెలుపుతున్నానని అన్నారు.సింగరేణిని బంగారు బాతు గుడ్డుగా చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ చేశాయని ఆరోపించారు. "అప్పుడు సింగరేణి నిధులు సిద్దిపేటకు, ఇప్పుడు కొడంగల్‌కు వెళ్తున్నాయి. సింగరేణితో ఫుట్‌బాల్ ఆడారు" అని విమర్శించారు. సింగరేణిలో 49 శాతం కేంద్ర వాటా ఉన్నా ఎన్నడూ కేంద్రాన్ని భాగస్వామిగా చేయలేదన్నారు. గతంలో సింగరేణి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ



ప్రభుత్వమే ఆదుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందరావు , మహబూబ్ నగర్ ఎంపీ అరుణ, బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, పార్టీ అనుబంధ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల పనులు వేగవంతం.. రైతులకు సాగునీరు పూర్తి స్థాయిలో అందిస్తాం



**నిధుల కొరత లేదు.. 22 రిజర్వాయర్లు నింపుతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ములుగు, జూలై 13 (తెలంగాణ వాణి):**

దేవాదుల ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యమైన 38.16 టీఎంసీల నీటిని వినియోగిస్తామని రాష్ట్ర



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు.సోమవారం తుపాకులగూడెం సమ్మక్క సాగర్, దేవాదుల ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులను



దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు. భూసేకరణను వేగవంతం చేసి, ప్రాజెక్టు పనుల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టులో 10 పంపుల్లో ప్రస్తుతం 7 పనిచేస్తున్నాయని, త్వరలో అన్ని పంపులను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రాజెక్టు పరిధిలోని 22 రిజర్వాయర్లను



పూర్తిస్థాయిలో నింపడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రూ.194 కోట్ల బిల్లులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి సుమారు 6.14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన జేపీసీ నాయకులు

**కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి)**

జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంగా ఉండి ఇక్కడ గిరిజనుల సంఖ్య అధికంగా ఉన్నారని, ఈ జిల్లాలో 1/70 చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని, గోర్ బోలిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని షెడ్యూల్ 8లో చేర్చాలని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్‌ను పకడ్బంధీగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడంతోపాటు సెలవుదినంగా ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన విధంగా జీవో నెం. 3ను తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని, జిల్లాలోని పరిశ్రమల సి.ఎస్.ఆర్. నిధులను స్థానికంగా ఉన్న తండాల అభివద్ధికి వినియోగించేవిధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం సర్వ హక్కులు కల్పించాలని, సింగరేణి సంస్థలో సమత జడ్జిమెంట్‌ను అమలు చేయాలని, జిల్లాలో నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో జిల్లా పోలీసుల సత్తా



ఆదిలాబాద్ : హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన నాలుగో తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడల్లో ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖకు చెందిన ఐదుగురు సిబ్బంది మొత్తం 10 పథకాలు (3 స్వర్ణ, 2 రజత, 5 కాంస్య) సాధించి జిల్లా ఖ్యాతిని చాటారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విజేతలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. యోగా విభాగంలో ఏ. రోహిణి రెండు స్వర్ణ, ఒక కాంస్య పతకం, పి.పూజ ఒక స్వర్ణ, ఒక కాంస్య పతకం, ఏ. రూప ఒక రజత, ఒక కాంస్య పతకం సాధించారు. ఏ. ప్రశాంత్ టైక్వాండో, పెన్‌కాక్ సిలాట్ విభాగాల్లో రెండు కాంస్య పతకాలు గెలుచుకోగా, పి.మీర్ సింగ్ బాడీ బిల్డింగ్‌లో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి. వెంకటి, ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల డిమాండ్లు సీఎం దృష్టికి.. వేగంగా జీవో కోసం కమిటీ బాధ్యత

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్వహిస్తున్న వరుస సమావేశాల్లో భాగంగా సోమవారం అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం)లో రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల క్షేత్రస్థాయి ఉద్యమకారులతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ కె. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరాం, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న మూడు జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యమకారుల సలహాలను, సూచనలను కమిటీ స్వీకరించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ మూడు జిల్లాల ఉద్యమకారులు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని కొనియాడారు. రాజధాని నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో జరిగిన చారిత్రాత్మక ఆందోళనలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ విజయవంతం కావడానికి ఇక్కడి క్షేత్రస్థాయి శ్రేణులే వెన్నుముకగా నిలిచారని కమిటీ స్పష్టం చేసింది.

ప్రతిపాదించిన చారిత్రాత్మక విధివిధానాలు

భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా ఉద్యమకారుల హక్కులకు శాశ్వత రక్షణ ఉండేలా, ఈ కమిషన్‌ను ఒక చట్టబద్ధమైన సంస్థగా మారుస్తూ చట్టం తీసుకురావాలి. నాటి రాష్ట్ర సాధన పోరాటంలో



సర్వస్వము కోల్పోయిన ఉద్యమకారుల పిల్లలకు ప్రభుత్వ విద్యాసంస్థల అడ్మిషన్లలో, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కోటా కల్పించాలి. రాష్ట్ర సాధనలో పురుషులతో సమానంగా లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్లిన మహిళా పోరాట యోధులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యతతో పాటు ప్రత్యేక సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. వృద్ధాప్యంలో ఉన్న ఉద్యమకారులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో జీవితకాల ఉచిత ప్రయాణ రవాణా పాస్ సౌకర్యం కల్పించాలి. గుర్తింపు పొందిన ఉద్యమకారుల పిల్లలకు లేదా వారి తదుపరి తరానికి కేజీ నుంచి పీజీ వరకు పూర్తి ఉచిత, నాణ్యమైన విద్యను ప్రభుత్వమే అందించాలి. సొంత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి నివాస అవసరాల నిమిత్తం ఉచితంగా 250 గజాల భూమిని కేటాయించి, రిజిస్ట్రేషన్ చేయించాలి. వృద్ధాప్య దశలో ఉన్న ఉద్యమకారులు ఎవరిపైనా ఆధారపడకుండా, సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతకడానికి వీలుగా గౌరవప్రదమైన జీవితకాల నెలవారీ పెన్షన్ అందించాలి. అన్ని ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా అపరిమిత వైద్య సేవలు పొందేందుకు వీలుగా ప్రత్యేక హెల్త్ కార్డులను జారీ చేయాలి.

అనంతరం కమిటీ సభ్యులు సమావేశంలో మాట్లాడుతూ సమావేశంలో ఉద్యమకారులు ప్రతిపాదించిన అంశాలను కచ్చితంగా సీఎం రేవంత్ రెడ్డికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఐ అండ్ పీఆర్ ద్వారా జరుగుతున్న పూర్తి స్థాయి డిజిటల్ రికార్డింగ్ ఆధారంగా, ఒక్క నిజమైన ఉద్యమకారుడికి కూడా అన్యాయం జరగకుండా ఈ హక్కులను సాధించి తీరుతామని భరోసా ఇచ్చారు. ఈనెల 22 వరకు ఈ ముఖాముఖి షెడ్యూల్ నిరంతరాయంగా కొనసాగుతుందని, ఈ ప్రధాన అంశాలతో కూడిన సమగ్రమైన, చారిత్రాత్మక నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించి త్వరితగతిన జీవో జారీ అయ్యేలా కమిటీ బాధ్యత తీసుకుంటుందని కమిటీ స్పష్టం చేసింది.

## జాతీయ స్థాయి నిపుణుల అనుమతుల మేరకే ప్రాజెక్టు పున నిర్మాణ పనులు



: బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పునర్నిర్మాణ పనులను కేంద్ర జల నిపుణుల కమిటీ సూచించిన మేరకు పనులు చేపడతామని, వచ్చే వేసవి నాటికి అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేసి రాష్ట్రం లో సాగునీరు, త్రాగునీరు సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పటికే నిపుణులతో కమిటీ వేసి పూర్తి నివేదిక తెప్పించామని, ఎంత ఖర్చయినా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సోమవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లాలోని కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం వద్ద నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు ను పరిశీలించారు. హైదరాబాద్ నుండి నేరుగా దేవాదుల చేరుకున్న మంత్రులు సమ్మక్క సారక్క బ్యారేజీని పరిశీలించిన అనంతరం దేవాదుల ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను సంబధిత అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్టంలో నీటి సమస్య తీర్చడానికి ముందస్తు ప్రణాళికతో నిర్ణయాలు తీసుకుంటున్నామని, దేవాదుల వద్ద ఏర్పాటు చేసిన 10 పంపుల ద్వారా 12 జిల్లాల్లోని 17 శాసన సభ కేంద్రాలకు నీటిని తరలిస్తామని తెలిపారు.

దేవాదులకు సంబంధించిన 194 కోట్ల పెండింగ్ బిల్లులు ఇప్పటికే విడుదల చేశామని, బిఆర్ఎస్ హయంలో నాసిరకంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులు చేపట్టిన కారణంగానే మీరు పనికి రాకుండా పోయాయని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మించిన భారీ ప్రాజెక్టు నిర్మాణ పనులను సెంట్రల్ సేఫ్టీ అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించారని, వారు నిర్మించిన ప్రాజెక్టుల వద్ద గోదావరి జిల్లాలో చేస్తే 44 గ్రామాలు నీటిన మునిగిపోయే అవకాశం ఉందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన భారీ ప్రాజెక్టులు నేటికీ కట్టుదిట్టంగా ఉన్నాయని, కమిషన్ల కోసం బిఆర్ఎస్ నాయకులు నిర్మించిన ప్రాజెక్టు కూలిపోతున్నాయని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆ పార్టీ నాయకులు అనేక ఆరోపణ చేస్తున్నారని, రానున్న రోజుల్లో జల యజ్ఞం పేరుతో ఎన్ని కోట్లు ఖర్చయినా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సొమ్మును దిగమింగిన ఆ పార్టీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు వద్ద పది మోటర్లను ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఏడు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారని, దీని ద్వారా 38.16 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 6 లక్షల 14వేల 750 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, 664 కిలోమీటర్ల వరకు 21 లిఫ్టుల ద్వారా పంపిణీ చేస్తున్నామని వివరించారు.

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే నిర్మించగా ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పిల్లర్లు దెబ్బతిన్నాయని దీంతో ఆ ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. కూలిపోయిన ప్రాజెక్టుల ద్వారా చుక్క నీరు రాకపోయినా రికార్డు స్థాయిలో మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి రైతులకు 80 వేల కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సారెస్పీ, నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం చెక్కుచెదరకుండా ఉన్నాయని, కమీషన్లు కక్కుర్తి పడి బిఆర్ఎస్ నాయకులు నిర్మించిన ప్రాజెక్టులు కూలిపోయాయని, దీంతో ప్రజాధనం వృధా అయిందని వివరించారు. 10 సంవత్సరాల కాలంలో ఆ పార్టీ నాయకులు 1.81 లక్షల కోట్లు ఇరిగేషన్ పై ఖర్చు చేశారని ఖర్చు చేసిన నిధులు గోదావరిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజాన్ని అబద్ధం గా అబద్ధాన్ని నిజంగా చెప్పడంలో బిఆర్ఎస్ నాయకులు ముందంజలో ఉన్నారని శకునిమామ మాటలు విని అబద్ధాల రావు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీపై రోజుకు ఆరోపణ చేయడం సిగ్గుచేటని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఎంత ఖర్చయినా మినకంజు వేసే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ వికాస్ మీనా, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com